www.aksharavidhanam.com

# అక్షర విధానం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజా పక్షం

శుక్రవారం, 04.10.2024

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

సంపుటి:1
సంచిక:239
పేజీలు:05
వెల: 3.00

WANTED

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్ /
జిల్లా ఇంచార్జీలు, రిపోర్టర్లు
కావలెను

అనతికాలంలో తెలుగు రాష్ట్రాల్లో సంచలన కథనాలు అందిస్తూ విశేష ప్రజాదరణ పొందిన అక్షర విధానం తెలుగు దినపత్రిక లో పనిచేయుటకు అన్ని జిల్లాల నుంచి స్టాఫ్ రిపోర్టర్/జిల్లా ఇన్‌చార్జీలను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9490848905

## అస్త వ్యస్తంగా మారిన ప్రభుత్వ ఆసుపత్రి

◇ కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది మరియు రోగులు



**ముత్తారం మంథని మండలం ;** మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు అయిన మరుగుదొడ్లు,మరియు మంచినీళ్ళ సదుపాయం లేక సిబ్బంది మరియు రోగులు అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రికి వెళ్లిన మహిళలు గర్భవతులు వినియోగించుకోవడానికి వీలు లేని విధంగా మరుగుదొడ్లు మారిన పరిస్థితి, సుధూర ప్రాంతాల నుండి వచ్చే వారు మళ్ళీ ఇంటికి చేరే వరకు వేచి ఉండాల్సి వస్తుంది, సుంకుల్లో మురికి కాలువ మాధురి ఉండడం, రోగులకు తగడానికి మంచి నీరు కూడా అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రజలు అంటున్నారు . ఆసుపత్రిలో 24 విధులు నిర్వహించకపోవడానికి కారణం కనీస వసతులు అయిన మంచినీళ్లు, డ్రెస్సింగ్ రూమ్ లు అందుబాటులో లేకపోవడమే అని చెప్తున్నారు మహిళ సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కారం మాత్రం చూపడం లేదని అంటున్నారు మండల కేంద్రము పక్కనే ఎంఆర్ఓ, ఎంఈఓ కార్యాలయాలు ఉండడం వలన ఎప్పుడూ రద్దీగా ఉండే పరిసరాల్లో మరుగుదొడ్లు లేక ఆరుబయటకు వెళ్ళే పరిస్తితి కూడా రోగులకు కరువయ్యింది అని చెప్తున్నారు, రోగులు, సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యలపై పరిష్కరం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు

# రాష్ట్రంలో రైతులు, రైతు అనుబంధ సంస్థలకు ప్రోత్సాహం

◇ పచ్చని తెలంగాణగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం
◇ పామాయిల్ సాగులో సిద్దిపేట జిల్లా ముందుండాలి
◇ రూ 31 వేల కోట్ల రుణమాఫీకి సర్కార్ చర్యలు
◇ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**గజ్వేల్ , సిద్దిపేట జిల్లా ( అక్షర న్యూస్ )**రైతుల ఆర్థిక పరిపుష్టి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుండగా, రైతులు, రైతు అనుబంధ సంస్థలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు ముఖ్య అతిధులుగా పాల్గొని ర్యాలీగా వ్యవసాయ మార్కెట్ కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ఛైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ సర్దార్ ఖాన్ మరియు పాలక సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు, రైతు అనుబంధ సంస్థలు ఇబ్బందులు ఎదుర్కోకూడదని, వ్యవసాయం సాఫీగా సాగాలని ఆకాంక్షించి రైతులకు రూ 2 లక్షల చొప్పున రూ 31వేల కోట్ల ఋుణ మాఫీని అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అందులో భాగంగా మొదటి విడతలో రూ 18 వేల కోట్లను మంజూరు చేసినట్లు చెప్పారు. త్వరలో మిగిలిన రైతులకు ఋుణమాఫీ వర్తింప చేస్తామని తెలిపారు. ఏ పంటనైనా సునాయాసంగా పండించగల సత్తా ఉన్న తెలంగాణ రైతులు, దేశ చిత్రపటంలో తెలంగాణను పచ్చని రాష్ట్రంగా కనిపించేలా చేయగలరని కొనియాడారు. దొంగల వల్ల గాని, పురుగు, ప్రకృతి వైపరీత్యాల వల్ల గాని ఎటువంటి నష్టం వాటిల్లని పామాయిల్ పంట వైపు రైతులు దృష్టిని సారించి ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ దిశగా పామ్ ఆయిల్ పంట సాగు, మార్కెటింగ్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా చేదోడుగా నిలుస్తూ పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. ప్రస్తుతం పామాయిల్ సాగులో ఖమ్మం జిల్లా ముందుండగా, సిద్దిపేట జిల్లా అగ్రగామిగా నిలవాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతుల కొరకు రూ 600 కోట్ల ఖర్చుతో వ్యవసాయ సాంకేతిక యాంత్రికరణను చేపడతామని, ఇందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. రైతులు ఒకే విధమైన పంట సాగు వైపు కాకుండా మిశ్రమ పంటల సాగుకు ఆస్కారం ఉండి రైతుల జేబులోకి లక్షలు తీసుకువచ్చే పామ్ ఆయిల్ పంట సాగు దిశగా ముందుకు రావాలని స్పష్టం చేశారు. రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రైతులు అరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులను నమ్మి ధాన్యం అమ్ముకొని నష్టపోకుండా రాష్ట్రంలో 1వ తేదీ నుండే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. రైతులకు ఎక్కడ ఎటువంటి నష్టం వాటిల్లకుండా వారికి ప్రభుత్వం అనుక్షణం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఎల్లపుడూ అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ రంగంలో మెలకువలను అనుసరిస్తూ మెరుగైన లాభాలను గడించాలని ఆకాంక్షించారు. అటవీ, పర్యావరణ మరియు దేవాదాయశాఖల మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తూ, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం 6 గ్యారెంటీలను తీసుకువచ్చిందని తెలిపారు. నూతన పాలక వర్గం నిరంతరం రైతుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, ఎమ్మెల్సీ రగోత్తం రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మెట్టు సాయి, డీసీసీ ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఛైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ లో మంత్రులకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**గజ్వేల్ , సిద్దిపేట జిల్లా ( అక్షర న్యూస్ )**గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లకు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సరిహద్దు వంటిమామిడి నుండి ములుగు, గౌరారం, ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి మీదుగా భారీ బైక్ ర్యాలీ మధ్య గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రగోత్తం రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, ఆయా మండలాల బాధ్యులు తమ్మలి శ్రీనివాస్, సందీప్ రెడ్డి, లింగారావు, రవీందర్ రెడ్డి, కిష్టారెడ్డి, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మిక పంచాయితీలో గ్రామ సభ ఏర్పాటు.

◇ బదిలీ కార్యదర్శులను సన్మానించిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు.

**అల్లూరి జిల్లా, కొయ్యురు, అక్షర న్యూస్ :**అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయితీ కేంద్రంలో గ్రామ సభ, బదిలీ అవుతున్న కార్యదర్శుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్ళు విధులు నిర్వహించి కాలపరిమితి పూర్తి చేసుకుని బదిలీ కాబోతున్న సందర్భంగా పంచాయితీ కార్యదర్శి ఆర్పీ నాయుడు, సచివాలయ కార్యదర్శి సుర్ల వెంకటేశ్వర్లులను గ్రామ సర్పంచ్, పంచాయితీ ఎన్డీఏ కూటమి నాయకులు, ఇతర పార్టీల నాయకులు దుశాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సభ, మరియు బదిలీ కార్యదర్శులను ఉద్దేశించి అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. బదిలీ కార్యదర్శులు చేసిన సేవలను కొనియాడారు. పంచాయితీ అభివృద్ధి పథంలో నడవాలంటే, కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీలు తారతమ్యాలు లేకుండా కలిసి కట్టుగా పనిచేయాలని పంచాయితీ అభివృద్ధి కోసం యువత బాధ్యత తీసుకోవాలని అర్జున్ రెడ్డి అన్నారు. గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు & వార్డు సభ్యులు సతీష్ మాట్లాడుతూ... స్థానికంగా ఉన్న సమస్యలు గుర్తించడంలో గ్రామాల యువత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గ్రామ సభను ఉద్దేశించి అన్ని ప్రభుత్వ శాఖల పంచాయితీ అధికారులు అందిస్తున్న సేవలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సెగ్గె సూరిబాబు, సీదరి నాగరాజు మాజీ ఎంపి టీసీ, మాజీ సర్పంచ్ లోవరాజు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు దర్శి సతీష్, లోచల రాంబాబు అఖిల పక్షం నాయకులు, బంటు లక్ష్మయ్య అఖిల పక్షం నాయకులు, సాలేబు నూకరాజు,కేదరి బాలరాజు, దోని భూలోకం, వైసిపి నాయకులు గంగరాజు, సుధాకర్,సచివాలయ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, పంచాయితీ వీఆర్పీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండలంలో దుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రారంభం

**వీర్నపల్లి (రాజన్న సిరిసిల్ల జిల్లా) అక్షర న్యూస్:** మండల కేంద్రంలో శ్రీ కళ్యాణ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి మండపంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాదేవి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పెట్టి శోభాయాత్ర నిర్వహించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రతిష్ఠించిన దుర్గాదేవి శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ గ్రామ సభ ద్వారనే గ్రామలు అభివృద్ధి

◇ సర్పంచ్ జన్ని అప్పారావు.

**అల్లూరి జిల్లా, అనంతగిరి,అక్షర న్యూస్ :** అనంతగిరి మండలం, బొర్రా సచివాలయంలో గురువారం స్థానిక సర్పంచ్ జన్ని అప్పారావు, ఎంపిటిసి అరుణ నవీన్, అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025 026 వార్షిక ప్రణాళిక మొదటి గ్రామసభ నిర్వహించారు. ముందుగా గ్రామసభలో గ్రామాలలో నెలకొన్న సీసీ రోడ్డు, త్రాగునీటి, మరుగుదొడ్లు, హౌసింగ్, పారిశుద్ధ్యం, వ్యవసాయ అభివృద్ధి పనులపై చర్చించిన దానిపైన ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామ సభల ద్వారానే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతుందన్నారు. ఉపాధి హామీ పథకంలో వచ్చే అన్ని పనులను ప్రతి ఒక్క రైతులు సద్వినియోగించుకోవాలని పేర్కొన్నారు. చెరువులు, చెక్ డాం, బెంచ్ టెరసింగ్, రాతి కట్టలు, వాటర్ కన్వర్జేషన్, పంట కాలువ, మొదలగు మంచి పనులను గుర్తించాలని పరి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాస్, వార్డు మెంబర్లు, పేసా సభ్యులు దానియలు , సచివాలయం, ఉపాధి హామీ, ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.



## రాజన్న స్వామి సేవలో పాల్గొనే సేవాదారులకు, ఔట్సోర్సింగ్ సిబ్బందికి సాంప్రదాయ దుస్తుల పంపిణీ.

**వేములవాడ టౌన్ (అక్షర న్యూస్),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి స్వామి వారి సేవలో పాల్గొనే సేవాదారులకు, అవుట్సోర్సింగ్ సిబ్బందికి సాంప్రదాయ దుస్తులను (ధోతి, షర్ట్) లను రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ గురువారం రోజు అందజేశారు. దేవీ నవ రాత్రి ఉత్సవాల మొదటి రోజు శైలపుత్రి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు... సాయంత్రం పట్టణ పురవీధుల గుండా హంస వాహన పై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఏ ఈ ఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, డి ఈ మైపాల్ రెడ్డి, ఆలయ పర్యవేక్షణను వరి నర్సయ్య, టిఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, ఆలయ ఉద్యోగులు, భక్తులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అర్ధాంతరంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్ నెస్ సెంటర్ నిర్మాణం

◇ భవనం పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్.

**అల్లూరి జిల్లా, కొయ్యురు, అక్షర న్యూస్ :**అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, కొమ్మిక పంచాయితీ కేంద్రంలో గురువారం అర్ధాంతరంగా నిలిచిపోయిన కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్ నెస్ సెంటర్ భవనం కోసం గురువారం అర్జున్ రెడ్డి మాట్లాడారు.

హెల్త్ వెల్ నెస్ సెంటర్ అర్ధాంతరంగా ఆగిపోవడంతో ఆరోగ్య సేవలు అందించేందుకు మెడికల్ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అర్జున్ రెడ్డి తెలిపారు. అదే సమయంలో ఆరోగ్య సేవలు పొందేందుకు పంచాయితీ ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. జిల్లా అధికారులు అల్లూరి జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో స్పందించి, అర్ధాంతరంగా నిలిచిపోయిన హెల్త్ వెల్ నెస్ సెంటర్ భవనం పరిస్థితిని పర్యవేక్షించి, త్వరితగతిన భవనం పూర్తి చేయాలని అర్జున్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సెగ్గె సూరిబాబు, సీదరి నాగరాజు మాజీ ఎంపి టీసీ, మాజీ సర్పంచ్ లోవరాజు, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు దర్శి సతీష్, లోచల రాంబాబు అఖిల పక్షం నాయకులు, బంటు లక్ష్మయ్య , సాలేబు నూకరాజు,కేదరి బాలరాజు, దోని భూలోకం తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో ఎమ్మెల్సీ అభ్యర్థి డా వి.నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

◇ ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి-పట్టభద్రుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..



**కరీంనగర్ (అక్షర న్యూస్):** కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి కోరారు. కరీంనగర్ పట్టణంలో పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలతో పాటు విద్యుత్ భవన్ లో పలువురు విద్యుత్ ఉద్యోగులను కలిసి తనకు మద్దతు తెలిపారని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తానని , పట్టభద్రులకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ఉద్యోగ విద్యారంగ సమస్యల పై పోరాడుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కరాస్పడేంట్లు ఉపాధ్యాయులు ఉద్యోగులు తదితరు పాల్గొన్నారు

## సిలబస్ పూర్తి పై దృష్టి సారించాలి : డీఐఈఓ

◇ ప్రైవేట్ జూ. కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుక



ప్రైవేట్ జూ.కళాశాలల ప్రిన్సిపాళ్లు విద్యార్థుల హాజరు మరియు సిలబస్ పై దృష్టి సారిస్తూ బోధనా రీతులను మెరుగుపర్చుకోవాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం నాడు నర్సంపేట మండలం లోని పలు కళాశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. మండలంలోని భద్రకాళి ఒకేషనల్ జూ. కళాశాలలను సందర్శించి రికార్డులు, తరగతుల నిర్వహణ, విద్యార్థులకందాల్సిన సౌకర్యాలపై పలు సూచనలిచ్చారు. కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచి లక్ష్యాలతో విద్యార్థులు అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహనీయుల జీవిత చరిత్రల అధ్యయనం ద్వారా ఎప్పటికప్పుడు విద్యార్థులు ఆత్మ సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కళాశాలల్లో విద్యార్థులకు ఆన్ లైన్ అడ్మీషన్లలో తలెత్తుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. కళాశాలల్లో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని, హాజరు పెంపు కోసం అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు బోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సం. విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు గాను సిద్ధపరచాలని, కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాలలు, గ్రంథాలయం తదితర మౌలిక సదుపాయాలు పెంచడానికి కృషి చేయాలని సూచించారు. జూ. కళాశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సేవలను, కళాశాల టైం టేబుల్, విద్యార్థుల ఫలితాలు, అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. తనిఖీలో భాగంగా కళాశాల యాజమాన్యం రమేష్, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్త్ వెల్ నెస్ సెంటర్ కు రెండవ సారి కాయ కల్ప అవార్డ్

**ఎల్లారెడ్డిపేట : (అక్షర న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎల్లారేపేటకు చెందిన బొప్పాపూర్ హెల్త్ వెల్ నెస్ సెంటర్ కు కాయకల్ప అవార్డు రెండవసారి వచ్చిందని మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి . మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బొప్పాపూర్ సబ్ సెంటర్ కు రెండవసారి కాయకల్ప అవార్డు రావడం చాలా సంతోషం అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు అన్నారని, అలాగే ఇందుకు గాను శ్రమించిన ప్రతి ఒక్క వైద్య సిబ్బందిని అభినందించారు అని తెలిపారు. అలాగే మండల వైద్యాధికారి మాట్లాడుతూ 20232024 వార్షిక సంవత్సరముకు ఈ అవార్డు వచ్చిందని, ఇందుకు ప్రతి ఒక్క సిబ్బంది చాలా కృషి చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు రావడానికి సిబ్బంది ఇలానే కష్టపడాలి అని అన్నారు. ఇందుకు అన్నివేళలా తమ సహకారం ఉంటుందని తెలిపారు. అలాగే డాక్టర్ స్రవంతికి ఏఎన్ఎం పద్మజ, పద్మ ఆశాలు సుజాత, దేవేంద్ర లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎన్ఆర్ఐ గుర్రపు మచ్చేందర్ దంపతులు

**నారాయణఖేడ్, అక్టోబర్ 3 అక్షర న్యూస్:** కల్హేర్ మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ మరియు దత్తాత్రేయ దేవాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన కాలిక మాత నవగ్రహాల విగ్రహ ప్రతిష్టాపమా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు హోమలు నిర్వహించిన మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ దంపతులు. విగ్రహం దాత అయిన మచ్చేందర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రత్యేకంగా వడ్డించారు, అనంతరం గ్రామస్తులు దంపతులను శాలువాగప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న తనను సంప్రదించాలని, నావంతు సహకారం అందిస్తానని తెలిపారు, నిరుపేదల కోసం మచ్చేందర్ ఫౌండేషన్ ఇప్పటికే నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు మొదలు పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ రవీందర్ నాయక్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ మారుతి, మాజీ ఎంపీటీసీ ఉప్పరి అంజయ్య, అమరే నాయక్, కంగ్టి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గంగారాం, మాజీ సర్పంచులు, భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వృద్ధుల సంక్షేమానికి కృషి

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్
- ఘనంగా వయో వృద్ధుల వారోత్సవాలు

**రాజన్న సిరిసిల్ల:(అక్షర న్యూస్)** వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. వయో వృద్ధుల వారోత్సవాల సందర్భంగా స్త్రీ శిశు వయోవృద్ధుల దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియం లో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని వయో వృద్ధుల ఆశ్రమాల్లో చెస్, క్యారం, లూడో ఆటల పరికరాలు, డీటీహెచ్ అందుబాటులో ఉంచామని, వారిని తీర్థ యాత్రలు, విహార యాత్రలకు, సినిమాలకు తీసుకెళ్తున్నమని వివరించారు. జిల్లాలోని రెండు ప్రభుత్వ, నాలుగు ప్రైవేట్ ఆశ్రమాల్లో మొత్తం మంది ఉన్నారని వెల్లడించారు. తమ పేరిట ఉన్న ఆస్తి, ఇతరాలు మొత్తం పిల్లలకు ఇవ్వకూడదని, తమ కూడా పెట్టుకోవాలని సూచించారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులను, పోలీసు వారిని, వైద్యాధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు."తల్లి దండ్రుల మరియు వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, 2007" ప్రభుత్వం తీసుకువచ్చిందని, 14567 అనే టోల్ ఫ్రీ నెంబరును ప్రవేశపెట్టిందని వివరించారు. ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 8 గంటల వరకు తెలిపారు.అనంతరం పలువురు వృద్ధుల ఆశ్రమాల బాధ్యులను సన్మానించారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా వైద్యాధికారి వసంత రావు, ఆయాశాఖల అధికారులు, పలు ఆశ్రమాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

- మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి
- రెండు లక్షల రుణమాఫీ చేయకపోతే రాజీవ్ రహదారి దిగ్బంధం
- రాష్ట్ర అదాయాన్ని గండి కొట్టి జెబులు నింపుకుతున్న నాయకులు





**గజ్వేల్ , సిద్దిపేట జిల్లా ( అక్షర న్యూస్ )**కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనం పల్లి హనుమంతరావు పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన. మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి గుప్తా, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకపోతే రాజీవ్ రహదారి ఇంతవరకు ఉందో అంతవరకు దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలం నుండి అధికారంలో ఉండి రాష్ట్రం యొక్క ఆర్థిక పరిపూర్ణత పెంచినటువంటి వ్యక్తి కెసిఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ పది మాసాల కాలంలో రాష్ట్రాన్ని దివాలా తీయించి రాష్ట్రంలో ఉన్నటువంటి వనరులను ధ్వంసం చేయించి ఆరు గ్యారంటీ లు మరిచి, రాష్ట్ర అదాయాన్ని గండి కొట్టి జెబులు నింపుకుతున్న నాయకులు. మంత్రి కొండా సురేఖ మహిళా సమాజాన్ని కించపరుస్తూ, మహిళా పై అనుచిత వ్యాకాయలు చేస్తూ సభ్య సమాజం కించపరిచే విదంగా విహరిస్తున్నారు. రేవంత్ సర్కారు పది నెలల్లో 90వేల కోట్లు అప్పు తెచ్చి, ఒక్క స్కీము, ప్రజాక్ట్, అమలు పరచలే.

**రేవంత్ సర్కార్ అవినీతిపరుల రాష్ట్రంగా ఏర్పాటు రాష్ట్రంలో ఆదాయం తగ్గింది, కరప్షన్ పెరిగింది**

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడే భాషాను మార్చుకోవాలి, తెలంగాణా సమాజం సిగ్గుపడే విధం గా బూతుల పురాణం గా వ్యవహరిస్తున్నారు. మూసి భాధితులకు హైడ్రా నోటీసులు ఇవ్వకుండా విది విధానలు అవలంభించకుండా కూల్చి వేతలు. హైదరాబాద్ లో హైడ్రా భాధితులకు భీద ప్రజలు నిద్ర లేని రాత్రులు గడుతున్నారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలి.. వెంటనే హైడ్రా ఉపసంహరించుకోవాలని డిమాండ్. 16వేల కోట్లను లక్ష యాభై వేల కోట్లు. ఒక్క కిలో మీటర్ కు కెసిఆర్ ప్రభుత్వం చేస్తే. ఇప్పటి ప్రభుత్వం 170కోట్లు ఖర్చు చేస్తామని చెప్తే మీ ప్రభుత్వం..270 కోట్లు ఖర్చు ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రతిపక్ష పార్టీ లమీద భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. వాస్తవాలు మాట్లాడి తే జీర్ణించుకొలకపోతున్నారు. తెలంగాణా ప్రజలను నమ్మించి వమ్మించి మోసం చేస్తు రేవంత్ కుర్చీ సొంతం చేసుకుంది కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పట్టభద్రుల ఓట్లు నమోదు భారీ ఎత్తున చేపట్టాలి

- వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు ప్రభుత్వ విప్ ఆది పిలుపు



**వేములవాడ టౌన్ (అక్షర న్యూస్),** 2025 జనవరిలో జరుగు ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 2021 మార్చ్ 31 వరకు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రుల ఓట్లు నమోదు భారీఎత్తున చేపట్టి. కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

**ఓటరు నమోదు ప్రక్రియకు కావలసిన ధ్రువీకరణ పత్రాలు.** డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రుల డిగ్రీ మేమో లేదా ప్రొవిజినల్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఓటర్ గుర్తింపు కార్డు జతపరిచి ఆన్లైన్లో ఫారం 18 ఎంపీ అప్లికేషన్ చేస్తే వచ్చే అప్లికేషన్ ఐడి తో కూడిన ప్రింట్ కాఫీ ని ఆయా మండలాల తాసిల్దార్ లో కార్యాలయంలో ఎన్నికల విభాగం లో అందించాలని, లేదా ఆఫ్లైన్లో ఎన్నికల విభాగంలోని ఫారం 18 దరఖాస్తు తీసుకొని అక్కడే సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జతపరిచి రసీదు పొందవచ్చని ఆయన తెలిపారు.



## లంగుపర్తి పంచాయతీలో "పొలం పిలుస్తుంది"

- చీడపీడల నివారణకు అవగాహన లేమితో మోసపోవద్దు
- ఏవో.కె.ఉమామహేశ్వరి

**అల్లూరి జిల్లా,అనంతగిరి, అక్షర న్యూస్:** మండలంలోని లంగుపర్తి పంచాయతీ మెట్టవలసి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి కె.ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారిణి ,సర్పంచ్ కలిసి ఆయా గ్రామాల రైతులతో కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు. సాగు పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. పంటలో దోమ ఉధృతి అధికంగా ఉంటే ఎకరానికి ఇడాక్లోర్పిడ్ 17.8 ఈసీ 50 మిల్లీలీటర్ల ద్రావణం పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. పంటల్లో వచ్చే చీడపీడల నివారణకు రైతులు వ్యాపారులను నమ్మి మోసపోవద్దని, వ్యవసాయ అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది సలహాలు తీసుకుని, వాటిని పాటించాలని సూచించారు. ఈ ఏడాది అదనంగా చీడిపాలెంలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లంగుపర్తి పంచాయతీ సర్పంచ్ జర్నీ సన్యాసిరావు, ఎంపీటీసీ జన్ని చందర్, వెటర్నరీడాక్టర్ సందీప్ .వెటర్నరీ అసిస్టెంట్ దిలీప్, అగ్రికల్చర్ అసిస్టెంట్ శరత్ కుమార్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాధితకుటుంబానికి శాలివాహన సంఘం బియ్యం వితరణ

**కోనరావుపేట(రాజన్న సిరిసిల్లా),అక్షర న్యూస్::** రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన వంగపెల్లి బక్కయ్య ఇటీవల అనారోగ్యంతోమరణించాడు .వారిది నిరుపేద కుటుంబ0.కోన రావుపేట మండల శాలివాహన సంక్షేమ సంఘం సహకారంతో కుటుంబానికి 50 కేజీల బియ్యం గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వంగపల్లి పరుశరాములు యూత్ అధ్యక్షుడు వంగపల్లి రాము వంగపల్లి శ్రీనివాస్ ఇదగిరి రవి వంగపల్లి దేవరాజ్ రాములు కనకయ్య బాల్లయ్య రామచంద్రం వెంకటేశ్ కుల బాంధవులు ఉన్నారు.

## శ్రీ వినాయక యూత్ క్లబ్ అద్వర్యంలో దేవి నవరాత్రోత్సవాలు

**చొప్పదండి(కరీంనగర్ జిల్లా అక్షర న్యూస్)**



శరనవరాత్రుల్లో భాగంగా మండలం లో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగ ప్రారంభం అయ్యాయి. మండల పరిధి లోని వెదురుగట్ట గ్రామంలో స్థానిక పద్మ శాలి వీధిలో శ్రీ వినాయక యూత్ క్లబ్ అద్వర్యంలో ప్రతి ఏడు లాగే ఈయేడు కూడా గురువారం ఘనంగా ప్రారంభించారు. మిరుమిట్లు గొలిపేలా మండపాన్ని విద్యుత్ ది పాలతో సుందరంగా తీర్చి దిద్ది అందులో అమ్మవారి ప్రతిమను పెట్టారు. ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా దేవి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్దలతో నియమ నిబంధనలతో నిర్వహిస్తున్నామని మేము కోరిన కోరికలు నెరవేరుతున్నాయని అన్నారు. ఈ తొమ్మి రోజుల పాటు అమ్మవారు తొమ్మిది అవతారాల రూపంలో అలంకరిస్తామని ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి ఆయా రోజును బట్టి ప్రసాదంగా పులిహోర, లడ్డు, చక్ర పొంగలి, బెల్లపు పొంగలి, శెనిగలు, నివేదనగా సమర్పించడం తో పాటు ఈ తొమ్మిది రోజులు ఆయా రోజును బట్టి తొమ్మిది రకాల చీరలతో అమ్మవారిని అలకరిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున ఉత్తర భారతంలో కలశాన్ని ప్రతిష్టించి, శైలపుత్రి దేవిని గా పూజించారు. ఈ రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. రెండోరోజు అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవిగా, మూడో రోజు అమ్మవారు ప్రాణకోటి ఆకలి తీర్చే అన్నపూర్ణ మాతగా, నాలుగోరోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, ఐదో రోజు అమ్మవారు శ్రీ చండీ దేవిగా, ఆరో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా, ఏడో రోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో, ఎనిమిదో రోజు దుర్గాష్టమి. అమ్మవారు ఈ రోజున దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో తొమ్మిదో రోజు మహర్నవమి. ఈ రోజున అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులకు భక్తుల కు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాకులు చెప్పారు. చివరి రోజు అమ్మవారిని డప్పు చప్పుళ్లతో బాజా బజంత్రీల కోలాట నృత్యాలతో రథం పై గ్రామా ప్రధాన వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించి చెరువులో నిమర్జనం చేయనున్నట్లు శ్రీ వినాయక యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అనుమాండ్ల వినోద్ (బిట్టు), సిరిపురం కమలాకర్ తెలిపారు .

# వేములవాడ అర్బన్ బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా హాజరైన చెన్నమనేని వికాసరావువికాస్ దంపతులు.



**వేములవాడ టౌన్ (అక్షర న్యూస్),** గురువారం రోజున భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 లో భాగంగా వేములవాడ అర్బన్ మండల కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు వేములవాడ బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావుదీపా దంపతులు హాజరై మాట్లాడుతూ మోడీ అంటేనే 3డి దేశం, ధర్మం, అభివృద్ధి, గత పార్లమెంట్ ఎన్నికల్లో 77 లక్షలకు పైగా ఓట్లు వచ్చాయని, దాదాపుగా 50 లక్షల వరకు బిజెపి పార్టీ సభ్యత్వం నమోదు చేయాలని బిజెపి పార్టీ సూచన మేరకు వేములవాడ నియోజకవర్గంలో ఎక్కువ శాతం సభ్యత్వ నమోదు అయ్యేలా దిశ నిర్దేశం చేయడం జరిగింది. దేశ సమగ్రత, సమృద్ధి, సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యమని గ్రామాలలో ప్రజలందరికీ చెప్పి వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నాము అని అన్నారు. ముఖ్యంగా యువతలో చాలా మంచి స్పందన ఉంది అని, రాబోయే రోజులలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక పునాది లాగా పని చేస్తుందని, కావున బిజెపిని బలోపేతం చేయాలని కోరడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఓటింగ్ శాతం పెరిగి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ కార్డులు ఆయన అందజేసి వారిని అభినందించారు.

ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్, బుర్ర శేఖర్, జింక అనిల్, మండల పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మరియు అన్ని గ్రామాల శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు మరియు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోలో పోటీల్లో సత్తా చాటిన నాగయ్యపల్లి యువకుడు

**వేములవాడ రూరల్,(అక్షరన్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగాయపల్లి గ్రామానికి చెందిన బండి అభినయ్ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోలో లో ప్రతిభ కనబరిచాడు. గంగాధర మండలం కురిక్యాలలోని ఎస్సార్ కాలేజీలో జరిగిన సైక్లింగ్ పోలో ఆటలో రాష్ట్రస్థాయిలో సీనియర్స్ బాయ్స్ తో మూడో స్థానంలో గెలుపొందారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బండి అభినయ్ ను గ్రామస్తులతో పాటు పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## కళాకారులకు విప్ ఫొటోతో డప్పుల పంపిణీ చేసిన శ్రీనివాస్

**కోనరావుపేట(రాజన్న సిరిసిల్లా),అక్షర న్యూస్:** రాజన్న సిరిసిల్లా జిల్లా కోన రావుపేట మండలం నిమ్మపల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పేంతల శ్రీనివాస్ కళాకారులకు విప్ ఫొటోతో డప్పులు పంపిణీ చేశాడు. గురువారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆశీస్సులతో నిమ్మపల్లి గ్రామంలో పేంతల శ్రీనివాస్ తన స్వంత డబ్బులతో 24 డప్పులు కళాకారులకు అందించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుందని, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి హహర్నిశలు శ్రమించి పని చేస్తున్నారని, నాకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఫాష,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చెపురి గంగాధర్,కార్యదర్శులు కచకాయల ఎల్లయ్య, నందుగౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపాడు.ఈ కార్యక్ర




మంలో జిల్లా నాయకురాలు గొట్టె రుక్మిణి,లైవ్ రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్‌నాయక్,మండల నాయకులు బందెలా సదానందం,అజిమ్ ఫాష,అవుదూత శ్రీధర్, దేవరకొండ నర్సింహ చారి, పల్లె రవీందర్ రెడ్డి,కర్ల రాజేశం,మల్యాల జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి కుటుంబ సర్వే నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా:అక్షర న్యూస్:** ఇంటింటి కుటుంబ సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 6 లో కుటుంబ సర్వే పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద చేపడుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా పూర్తి సమాచారంతో నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని మున్సిపల్, గ్రామాలలో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేసిన గ్రామాలలో సర్వే పనులు టీమ్ ల ద్వారా ఈ నెల 7 వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, మున్సిపల్ కమీషనర్ సుజాత, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు:సీఎం రేవంత్ రెడ్డి

- ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి
- సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరు కౌంటర్, కాంటాలు ఏర్పాటు
- కొనుగోలు సమస్యలు తెలిపేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ లు ప్రతి రోజు తనిఖీ చేయాలి



**రాజన్న సిరిసిల్ల:(అక్షర న్యూస్)** దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి.ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం.పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి ,ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్, అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ లు, జిల్లా సమీకృత కార్యాలయం వి.సి.హాల్ నుండి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సిరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాల పై ఆ సిరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల పై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని, దీనికి రెవెన్యూ కార్యదర్శులను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు.

ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు.

బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే లా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు లో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర జిల్లాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.

తాళ్ళు,తరుగు అంశం లో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీఎంఓ అధికారుల సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు.

11,062 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మాది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు.రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.

ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్ల కొనుగోలు చేయబోతున్నామని అన్నారు.జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని అన్నారు.


కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి వార్త పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించే సమస్య సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు వంటి సామాగ్రి సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో దొడ్డు బియ్యం సన్న బియ్యం కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ఒక్క నిమిషం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

సన్న రకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు, విస్తీర్ణంలో సాగుచేసిన సన్న రకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు.రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్యూల్ కావాలని అన్నారు.ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ శేషాద్రి, అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్జల్ బేగం, సివిల్ సప్లై అధికారి వసంత లక్ష్మి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లక్ష్మణ్, డిఇఓ రమేష్ ,డిఎం సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా తర్వాత ప్రైవేటు డిగ్రీ కళాశాల బంద్‌కు నిర్ణయం

**వేములవాడ టౌన్ (అక్షర న్యూస్):** గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రైవేటు డిగ్రీ కళాశాలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం, మరియు ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూడా ఉన్నత విద్య పూర్తిగా నిర్లక్ష్యం కు గురికావడం, ఫీజు బకాయిల గురించి ఎన్నిసార్లు మంత్రులు, అధికారుల చుట్టూ తిరిగిన, ముఖ్యమంత్రిని ఎన్నిసార్లు కలుద్దామని ప్రయత్నించిన, కనీసం సమయం ఇవ్వకపోవడం, మంత్రులు, అధికారులు ముఖ్య మంత్రి విద్యాసంస్థల సమస్యను కనీసం వినే ప్రయత్నం కూడా చేయకపోవడంతో డిగ్రీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం మేరకు దసరా లోపు ఫీజు బకాయిలు చెల్లించకుంటే, లేదా ఫ్లీజ్ బకాయిలపై ముఖ్యమంత్రి నుండి స్పష్టమైన హామీ వచ్చేవరకు శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు దసరా సెలవులు పూర్తి అయిన కళాశాలలు తెరువకూడదని నిర్ణయించామని, ఇదే విషయాన్ని యూనివర్సిటీ అధికారులకు కూడా తెలుపుతామని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేటు డిగ్రీ కళాశాల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు,


SUPMA
SATAVAHANA UNIVERSITY PRIVATE DEGREE & PG COLLEGES' MANAGEMENTS ASSOCIATION, (REG NO. 272/2013) KARIMNAGAR, T.S.
President : M. VENKATESHWAR RAO
General Secretary : SRIPADA NARESH
Treasurer : K. SHEKAR REDDY
Ref: Date:

ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా డిగ్రీ కళాశాలల వైస్ ప్రెసిడెంట్ ఆయాచితుల జితేందర్ రావు, మరియు కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజన్న ఆలయంలో అంగరంగ వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

**వేములవాడ టౌన్(అక్షరన్యూస్):** సుప్రసిద్ధ దేవాలయం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం స్వస్తి పుణ్యవచనం, అంకురార్పణ, కలశ స్థాపన, కలశ ప్రతిష్ట, గాయత్రి హ వనం తదితర కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి లలిత సహస్రనామ సహిత పూజలను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. దేవీ నవరాత్రి మహోత్సవాలు భాగంగా మొదటి రోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పది రోజులపాటు అమ్మవారు శైలపుత్రి, బ్రహ్మచారిని, చంద్ర గంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయిని, కాలరాత్రి, మహా గౌరీ, శ్రీ రాజరాజేశ్వరి సిద్ధిద అవతార



అలంకారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయం లో జరిగే అర్జిత సేవలైన కళ్యాణం, కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్న పూజలను అధికారులు రద్దు చేశారు.

## ప్రమాదాలు నివారణకు డివైడర్ ఏర్పాటు

**బోయినిపల్లి(రాజన్న సిరిసిల్ల జిల్లా)అక్షర న్యూస్:** మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు వెంకట్రావుపల్లి గ్రామంలో బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నందున ప్రమాదాలు జరగకుండా చూసేందుకు రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి రేడియం స్టిక్కర్ అంటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని బోయినిపల్లి ఎస్ ఐ పృథ్విదర్ గౌడ్ తెలిపారు.



## ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ గా ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ అధికారికి వినతిపత్రం

**రాజన్న సిరిసిల్ల:(అక్షర న్యూస్)** జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించాలని జిల్లా షెడ్యూల్ అభివృద్ధి శాఖ అధికారి కి విద్యార్థి ,ప్రజా, దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా (కేవీపీస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి ఎస్సీ స్టడీ సర్కిల్ రావడానికి గతంలో విద్యార్థి ,ప్రజా ,దళిత సంఘాల ఆధవర్యంలో చేసిన అనేక పోరాటాల ఫలితంగా ఈ స్టడీ సర్కిల్ ఏర్పడిందని ఈఏర్పాటు తర్వాత ఇందులో ఉన్నటువంటి డైరెక్టర్ అలాగే మిగతా పోస్టులను పారదర్శక పాటించక ఎస్సీ సమాజిక వర్గానికి కాకుండా ఇతర వర్గాలకు కేటాయిస్తున్నారని ఈ నియామకాలను విద్యార్థి, ప్రజా ,దళిత సంఘాలుగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు,



ఎందుకంటే దళిత బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ఉద్యోగాలు సాధించే దిశగా వారిని మోటివేషన్ చేయడానికి, ప్రభుత్వం నుంచి వచ్చే ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవడానికి వారికి అర్థమయ్యేలా వాళ్లతో కలిసి పోయి వివరించేందుకు ఆ యొక్క సామాజిక వర్గానికి చెందిన డైరెక్టర్ అయితేనే వారి తో కలిసిపోయి పూర్తీ స్థాయిలో స్టడీ సర్కిల్ యొక్క ఉద్దేశాలను దాని వినియోగం గురించి చెప్పగలుగుతాడని , అదే ఇతర వర్గాలకు కేటాయిస్తే యొక్క ప్రయత్నం విఫలమవుతుందని దళితుల పిల్లల పరిస్థితులను అర్థం చేసుకోలేక పోతారని అన్నారు, ఎస్సీ సామాజిక ,ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల పైన పూర్తి స్థాయిలో అవగాహన ఆ వర్గానికి చెందిన వారికి ఉంటది కాబట్టి ,డైరెక్టర్ గా ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేశారు అలాగే మిగతా పోస్టులను కూడా పారదర్శకత పాటించి సరైన అర్హులను గుర్తించి నియమాకాలను చేపట్టాలని నియామకాల్లో అవకతవకలు లేకుండా చూడాలని అన్నారు, ఇలా కాకుండా డైరెక్టర్ పోస్టులు ఇతర వర్గాలకు ఇస్తే రేపటి రోజున అన్ని విద్యార్థి ప్రజా సంఘాల దళిత సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పాటు చేసి నిరుద్యోగులును అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమాలు నాయకులు భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి మల్లారం ప్రశాంత్, అంబేద్కర్ సంఘం నాయకులు మాసం సుమన్ మరియు మధు అజయ్ విక్రం రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## మహా శక్తి యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రులు



**చొప్పదండి (కరీంనగర్ జిల్లా), అక్షర న్యూస్:** చొప్పదండి పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ వీధిలో మహా శక్తి యూత్ ఆద్వర్యంలో మొదటి సారి ప్రతిష్టించి దుర్గాదేవి యొక్క శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమైనవి. మొదటి రోజు శ్రీశైల పుత్రి అవతారంలో శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకరణ గావిచ్చి దుర్గ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రోజు ఈ అమ్మ వారి మండపం వద్ద పూజ అనంతరం అన్న ప్రసాద వితరణ వుంటుందని యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్షర విధానం
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దిన పత్రిక
www.aksharavidhanam.com
Cinema News
సినిమా న్యూస్





# 5న విజయవాడలో 'మట్కా' టీజర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హైలీ యాంటిసిపేటెడ్ పీరియడ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్నారు. రీసెంట్ గా రిలీజైన సెకండ్ లుక్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఈ సినిమా టీజర్‌కు సంబంధించిన అప్‌డేట్ ఇచ్చారు. మట్కా పవర్ ప్యాక్డ్ టీజర్ అక్టోబర్ 5న విడుదల కానుంది. టీజర్ లాంచ్ ఈవెంట్ విజయవాడ ఓల్డ్ థియేటర్ రాజ్ యువరాజ్ లో జరగనుంది. వరుణ్ తేజ్ కెరీర్ లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతున్న 'మట్కా'లో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి జి.వి.ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు ఎ.కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫర్. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. షూటింగ్ చివరి దశలో ఉన్న మట్కా నవంబర్ 14న విడుదల కానుంది.



# "కలి" ప్రేక్షకులు తప్పకుండా విజయాన్ని అందిస్తారు

**మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్**

ప్రీ రిలీజ్ ఈవెంట్ లోయంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా "కలి". ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో "రుద్ర క్రియేషన్స్" సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత లీలా గౌతమ్ వర్మ మాట్లాడుతూ - ఈ రోజు మా "కలి" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన వరుణ్ గారికి, అల్లరి నరేష్ గారికి, ప్రియదర్శి, బలగం వేణు గారికి, ఆకాష్ అన్నకు మిగతా గెస్ట్ లు అందరికీ థ్యాంక్స్. మా మూవీ టీజర్ రిలీజ్ చేసి సపోర్ట్ అందించిన నాగ్ అశ్విన్ గారికి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ప్రభాస్ అన్నయ్యకు, ట్రైలర్ రిలీజ్ చేసిన ప్రశాంత్ వర్మకు థ్యాంక్స్. మా "కలి" సినిమా ఈ నెల 4వ తేదీన థియేటర్స్ లోకి వస్తోంది. మీరంతా చూసి సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం. అన్నారు. దర్శకుడు శివ శేషు మాట్లాడుతూ - "కలి" సినిమాలో ప్రిన్స్, నరేష్ నటన మీ అందరినీ ఆకట్టుకుంటుంది. మనం పడితే ఆ బాధ మనకు తెలుస్తుంది. మనం తిరిగి నిలబడి ఎదిగితే అది పదిమందికి తెలుస్తుంది. "కలి" సినిమా కాన్సెప్ట్ ఇదే. చిత్రీకరణలో మా టీమ్ ఎంతో సపోర్ట్ చేశారు. వారందరికీ థ్యాంక్స్ చెబుతున్నాం. మా బెస్ట్ ఔట్ పుట్ ఇవ్వడానికి ప్రయత్నించాం. మీరు మా ప్రయత్నాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాం. అన్నారు. మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ - "కలి" సినిమా ఈవెంట్ కు హాజరవడం సంతోషంగా ఉంది. ఈ రోజు నాతో పాటు నరేష్ అన్న, ప్రియదర్శి, ఆకాష్ వీళ్లంతా ఈవెంట్ కు వచ్చారు. ప్రిన్స్ నాకు క్లోజ్ ఫ్రెండ్. డెడికేషన్ ఉన్న నటుడు. హీరోగా చేస్తూనే మంచి రోల్స్ వస్తే డీజే టిల్లు, స్కంధ లాంటి మూవీస్ లో సపోర్టింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నాడు. అలాంటి క్యారెక్టర్స్ తో ప్రిన్స్ కు మంచి గుర్తింపు వచ్చింది. నా మూవీస్ లో కూడా ప్రిన్స్ నటించాడు. ప్రిన్స్ ఈ సినిమా గురించి నాకు చాలా ఎగ్జైటింగ్ గా చెప్పాడు. మంచి కంటెంట్ ఉంటే తెలుగు ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. "కలి" సినిమాకు కూడా మన ఆడియెన్స్ సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నా. ప్రొడ్యూసర్ లీలా గౌతమ్ వర్మ, డైరెక్టర్ శివ శేషు, హీరోయిన్ నేహా మిగతా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

# ఆగస్టు 15, 2025న 'ది ఢిల్లీ ఫైల్స్'



సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి ది తాష్కెంట్ ఫైల్స్, ది కాశ్మీర్ ఫైల్స్, ది వ్యాక్సిన్ వార్ వంటి అత్యంత ప్రశంసలు పొందిన చిత్రాలను రూపొందించిన తర్వాత, మరొక సంచలనమైన ప్రాజెక్ట్ 'ది ఢిల్లీ ఫైల్స్' కోసం పాన్ ఇండియా ప్రొడ్యూసర్ అభిషేక్ అగర్వాల్ తో మరోసారి చేతులు కలిపారు. దేశవ్యాప్తంగా ప్రశంసలు, బాక్సాఫీస్ విజయాన్ని అందుకున్న 'ది కాశ్మీర్ ఫైల్స్' తో పాటు జాతీయ అవార్డు గెలుచుకున్న కార్తికేయ 2, విమర్శకుల ప్రశంసలు పొందిన గూఢచారి లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలని నిర్మించిన అభిషేక్ అగర్వాల్ తన బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ది ఢిల్లీ ఫైల్స్' అనౌన్స్ మెంట్ నుంచి హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. తాజాగా మేకర్స్ రెండు పార్ట్స్ గా రూపొందుతున్న దిల్లీ ఫైల్స్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ది ఢిల్లీ ఫైల్స్ ది బెంగాల్ చాప్టర్ 15 ఆగస్టు 2025న విడుదలవుతుందని వివేక్ వెల్లడించారు. సోషల్ మీడియాలో, వివేక్ రంజన్ అగ్నిహోత్రి విడుదల తేదీని అనౌన్స్ చేస్తూ ఢిల్లీ ఫైల్స్ ది బెంగాల్ చాప్టర్ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ను షేర్ చేశారు. "మార్క్ యువర్ క్యాలెండర్. ఆగస్టు 15, 2025. సంవత్సరాల రిసెర్చ్ తర్వాత, #TheDelhiFiles పవర్ ఫుల్ కథ. చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయాన్ని ప్రజెంట్ చేస్తూ బెంగాల్ చాప్టర్ రెండు భాగాలలో మొదటిది మీకు అందించడానికి మేము సంతోషిస్తున్నాము. #RightToLife." అని ట్వీట్ చేశారు. వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన సినిమా కోసం సమగ్రమైన సమాచారాన్ని సేకరించడానికి కేరళ నుండి కోల్‌కతా, ఢిల్లీ వరకు చాలా దూరం ప్రయాణించి విస్తృత పరిశోధనలు చేశారు. అతను తన చిత్రానికి వెన్నెముకగా నిలిచే చారిత్రక సంఘటనలకు సంబంధించిన 100 పుస్తకాలు 200 కంటే ఎక్కువ కథనాలను చదివి సమాచారాన్ని సేకరించారు. అతను, టీం పరిశోధన కోసం 20 రాష్ట్రాలలో పర్యటించారు, 7000+ రిసెర్చ్ పేజీలు, 1000 పైన ఆర్కైవ్ చేసిన కథనాలను అధ్యయనం చేశారు.

# 25న విడుదల 'రోటి కపడా రొమాన్స్'

'హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. అక్టోబర్ 25న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'నేటి యువతరంకు నచ్చే అంశాలతో పాటు కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో యూత్‌ఫుల్ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. చిత్రంలోని ప్రతి పాత్ర అందరికి ప్రతి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా వుంటుంది. రొమాన్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన బలాలు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందనే నమ్మకం వుంది. ఇటీవల విడుదలైన పాటలకు, ట్రయిలర్‌కు మంచి స్పందన వచ్చింది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఏదో ఒక కొత్త పాయింట్‌ను ప్రేక్షకులకు చెప్పాలనే వుద్దేశంతో ఇలాంటి ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను తీశాం. హర్షవర్థన్ రామేశ్వర్ సంగీతం చిత్రానికి ఎంతో ప్లస్ అవుతుంది. సినిమా విజయం గురించి ఎలాంటి డౌట్ లేదు. తప్పకుండా హిట్ కొడుతున్నాం. అయితే ఏది ఏ రేంజ్ అనేది ఆడియన్స్ చేతిలో వుంది. ఇదొక ఎమోషనల్ రైడ్. లవ్, ఎమోషన్ వుంటుంది. అన్ని రకాల ఎమోషన్స్ చిత్రంలో వుంటాయి' అన్నారు.





# ఈ పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టండి యానిమల్ భామ

'యానిమల్' చిత్రంతో ఓవర్‌నైట్‌లో స్టార్‌డమ్‌ను సంపాదించుకుంది కథానాయిక త్రిప్తి డిమ్రి. ప్రస్తుతం ఈ భామ వరుస సినిమాలతో బిజీగా ఉంది. తాజాగా ఆమె ఓ వివాదంలో చిక్కుకుంది. వివరాల్లోకి వెళితే..ఇటీవల జైపూర్‌లో మహిళా పారిశ్రామిక వేత్తలు ఓ సదస్సును నిర్వహించారు. దీనికి పలువురు బాలీవుడ్ స్టార్స్‌ను కూడా ఆహ్వానించారు. వారిలో త్రిప్తి డిమ్రి కూడా ఉంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి నిర్వాహకులు ఆమెకు ఐదు లక్షల రూపాయలను అందించారని తెలిసింది. అయితే తన తాజా చిత్రం 'విక్కీ విద్య కా వోవాలా వీడియో' ప్రమోషన్‌లో బిజీగా ఉండటం వల్ల త్రిప్తి డిమ్రి మహిళా పారిశ్రామికవేత్తల సదస్సుకు హాజరుకాలేక పోయింది. దీంతో నిర్వాహకులు ఆమె వ్యహహార శైలిని తప్పబడుతూ, ఈవెంట్‌లో ఏర్పాటు చేసిన ఆమె పోస్టర్లను ధ్వంసం చేశారు. ఈ వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ వ్యవహారంపై త్రిప్తి డిమ్రి వ్యక్తిగత టీమ్ స్పష్టత నిచ్చింది. జైపూర్ ఈవెంట్‌లో పాల్గొనడానికి త్రిప్తి డబ్బులు తీసుకుందనే వార్తలు పూర్తి అవాస్తవమని, సినిమా ప్రమోషన్‌లో బిజీగా ఉండటం వల్లే అక్కడకు వెళ్లలేకపోయిందని వివరణ ఇచ్చారు. 'వృత్తిపరంగా త్రిప్తి చాలా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. ప్రైవేట్ ఈవెంట్స్‌కు కూడా ఆమె డబ్బులు తీసుకోదు. దయచేసి ఈ పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టండి' అని ఆమె టీమ్ స్పష్టం చేసింది.



# 'జనక అయితే గనక' అందరినీ అలరించే వినోదాత్మక చిత్రంగా నిలుస్తుంది

**నిర్మాత దిల్ రాజు**

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. ఈ సినిమా దసరా సందర్భంగా 'జనక అయితే గనక' అక్టోబర్ 12న విడుదల కానుంది. ఇప్పటి వరకు చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు, టీజర్‌లు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. రీసెంట్‌గా చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. గురువారం నాడు ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో.. దిల్ రాజు మాట్లాడుతూ.. 'ఇప్పటికే మా సినిమాను చాలా మందికి షో వేశాం. ఆ రియాక్షన్స్ ఇప్పుడు మీడియాకు చూపించాను. త్వరలోనే మీడియాకి కూడా షో వేస్తాను. మీడియా ముందుగా షో వేయాలంటే కాస్త భయంగానే ఉంటుంది. కానీ మంచి సినిమాను తీశాం కాబట్టి.. మీడియాకు ముందుగానే షో వేస్తాను. సినిమా హిట్ అయితే అందరికీ సంతోషంగా ఉంటుంది. అక్టోబర్ 6న విజయవాడలో పబ్లిక్ షో వేస్తున్నాం. 8వ తేదీని తిరుపతిలో షో వేస్తున్నాం. హ్యాపీ డేస్, శతమానం భవతి చిత్రాలు ఓవర్సీస్‌లో ముందుగా రిలీజ్ చేశాను. ఆ సెంటిమెంట్‌తోనే ఇప్పుడు కూడా ఈ మూవీని ముందుగా అంటే అక్టోబర్ 10న ఓవర్సీస్‌లో రిలీజ్ చేస్తున్నాను. 11న ఇక్కడ ప్రీమియర్లు వేసి.. 12న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నాం. నాన్ థియేట్రికల్ బిజినెస్ పూర్తయింది. డిజిటల్, హిందీ డబ్బింగ్, ఓటీటీ ఇలా అన్నీ కూడా పూర్తయ్యాయి. మా సినిమా పూర్తి వినోదాత్మకంగా సాగుతుంది. అందరినీ అలరించేలా ఈ చిత్రం ఉంటుంది' అని అన్నారు. డైరెక్టర్ సందీప్ రెడ్డి బండ్ల మాట్లాడుతూ.. 'దిల్ రాజు, హర్షిత్ గారికి, సుహాస్ గారికి థాంక్స్. మా టీజర్‌ను లాంచ్ చేసిన ప్రభాస్ గారికి థాంక్స్. నా ఫేవరేట్ నా పెళ్లాం పాట బాగా వైరల్ అయింది. సుమ, రాజీవ్ కనకాల, ఆట సందీప్ రీల్స్ చేశాక మరింత వైరల్ అయింది. సినిమా కూడా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.



# ఘనంగా "వీక్షణం" టీజర్

రామ్ కార్తీక్, కశ్వి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "వీక్షణం". ఈ చిత్రాన్ని పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై పి. పద్మనాభ రెడ్డి, అశోక్ రెడ్డి నిర్మిస్తున్నారు. కామెడీ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు మనోజ్ పల్లేటి రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "వీక్షణం" సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా చిత్ర టీజర్ ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత పి.పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ మా వీక్షణం సినిమా టీజర్ లాంచ్ కు వచ్చిన తమ్మారెడ్డి భరద్వాజ గారికి కృతజ్ఞతలు. టీజర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నాం. ఈనెల 18న థియేటర్స్ లోకి వస్తున్న మూవీని కూడా ఇలాగే సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా. కామెడీ మిస్టరీ థ్రిల్లర్ గా వీక్షణం సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. అన్నారు. నిర్మాత అశోక్ రెడ్డి మాట్లాడుతూ వీక్షణం సినిమా టీజర్ లాంచ్ చేసిన తమ్మారెడ్డి భరద్వాజ గారికి కృతజ్ఞతలు. మా మూవీ టీజర్ మీకు బాగా నచ్చిందని తెలుస్తోంది. ఎక్కడా ల్యాగ్ లేకుండా మిమ్మల్ని ఎంగేజ్ చేసే చిత్రమిది. ఫన్, లవ్, సస్పెన్స్, మిస్టరీ వంటి అన్ని ఎలిమెంట్స్ మా సినిమాలో ఆకట్టుకుంటాయి. అన్నారు. దర్శకుడు మనోజ్ పల్లేటి మాట్లాడుతూ నేను రామానాయుడు ఫిల్మ్ స్కూల్ లో కోర్స్ చేశాను. ఒకరోజు విక్టరీ వెంకటేష్ గారు ఒక మాట చెప్పారు. ఈ ప్రపంచంలో అత్యంత కష్టమైన పని ఏంటంటే మన పని మనం చూసుకోవడం. ఆయన చెప్పిన ఆ మాటే మా వీక్షణం సినిమాకు కథా నేపథ్యం. మా చిత్రంలో హీరో ఎప్పుడూ పక్కోడి లైఫ్ లో ఏం జరుగుతుందో చూడాలనే ఉత్సాహంలో ఉంటాడు. ఆ ఉత్సాహం వల్ల అతనికి జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి అనేది సినిమాలో ఆసక్తికరంగా చూపిస్తున్నాం. మా టీమ్ అంతా కష్టపడి కాకుండా ఇష్టపడి మూవీ కోసం వర్క్ చేశాం. ఈ రోజు మమ్మల్ని బ్లెస్ చేసేందుకు వచ్చిన భరద్వాజ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ నెల 18న థియేటర్స్ లో మా మూవీ చూసి సపోర్ట్ చేయండి. టీజర్ లాంచ్ రోజే చెబుతున్నా, మేము తప్పకుండా సక్సెస్ మీట్ నిర్వహిస్తాం. ఆ రోజు మళ్లీ మీ అందరినీ కలుస్తాము. అన్నారు.

# రామ్ నగర్ బన్నీ కంప్లీట్ ఎంటర్ టైనర్ నా ఫస్ట్ మూవీ కావడం హ్యాపీగా ఉంది

**'ఆటిట్యూడ్ స్టార్' చంద్రహాస్**



ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా "రామ్ నగర్ బన్నీ". విస్మయ శ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 4వ తేదీన "రామ్ నగర్ బన్నీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు 'ఆటిట్యూడ్ స్టార్' చంద్రహాస్ రామ్ నగర్ బన్నీ సినిమా కంప్లీట్ ఎంటర్ టైనర్. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ బాగా ఎంజాయ్ చేస్తారు. ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా నా డెబ్యూ మూవీ కావడం సంతోషంగా ఉంది. ఇలాంటి ఎంట్రీ మరొకరికి దొరుకుందని అనుకోను. మరికొద్ది గంటల్లో సినిమా రిలీజ్ కు వస్తోంది. రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ఎగ్జైటింగ్ గా ఉన్నాను. అయితే సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందనే కాన్ఫిడెన్స్ మా టీమ్ అందరిలో ఉంది. నిన్న ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రామ్ గోపాల్ వర్మ గారు నా గురించి హీరో క్వాలిటీస్ అన్నీ ఉన్నాయని చెప్పడం సంతోషంగా ఉంది. అలాగే మా "రామ్ నగర్ బన్నీ" సినిమా చూసి మీకు నచ్చకుంటే నాకు మీ టికెట్ ఫొటోతో ఇన్ స్టా ద్వారా చెప్పండి మీ డబ్బులు తిరిగి ఇచ్చేస్తా అని చెప్పాను. సినిమా మీద నమ్మకంతోనే అలా అన్నాను. "రామ్ నగర్ బన్నీ" సినిమాలో నేను సూపర్ హీరోలా కనిపించను. ఒక సాధారణ యువకుడిగానే కనిపిస్తా. నేను తిట్లు తింటాను, అవమానాలు ఎదుర్కొంటాను. రకరకాల జాబ్స్ చేస్తాను. కొన్నిసార్లు జాబ్ లెస్ గా ఉంటాను. అన్నిరకాల ఎమోషన్స్ చేసే అవకాశం ఈ చిత్రంలో కలిగింది. "రామ్ నగర్ బన్నీ" సినిమాను సకుటుంబంగా ఫ్యామిలీ ఆడియెన్స్ వెళ్లి చూడొచ్చు. ఒక పాటలో ముద్దు సీన్స్ ఉండేవి. అయితే అవి సెన్సార్ లో కట్ చేయించాం. కిస్సింగ్ సీన్స్ సినిమాలో ఉండవు. నలుగురు హీరోయిన్స్ ఉన్నారు మా మూవీలో. వాళ్ల క్యారెక్టర్స్ కు పర్ఫార్మెన్స్ పరంగా మంచి స్కోప్ ఉంటుంది. అలాగే వాళ్లు అందంగా కనిపిస్తారు. నలుగురు హీరోయిన్స్ ను కథానుసారమే మా మూవీలో తీసుకున్నాం. "రామ్ నగర్ బన్నీ" సినిమాను మా నాన్నగారు ప్రభాకర్ ప్రొడ్యూస్ చేశారు. ముందు నేను వద్దనే అన్నాను. ప్రొడక్షన్ రిస్క్ ఉంటుంది. అయితే ఈ కథను మనం అనుకున్నట్లు బాగా చేయాలంటే మనమే ప్రొడ్యూస్ చేయాలని నాన్న ముందుకొచ్చారు. నాన్న ఈ సినిమాలో ఓ చిన్న రోల్ చేశారు. ఆ టైమ్ కు ఆర్టిస్టు అందుబాటులో లేకుంటే నేనే చేస్తా అని నాన్న అన్నారు. దర్శకుడు శ్రీనివాస్ మహత్ నన్ను స్క్రీన్ మీద బాగా ప్రెజెంట్ చేశాడు. ఫైట్స్, డ్యాన్స్, లవ్, ఎమోషన్, రొమాంటిక్ ఇలా..అన్ని షేడ్స్ లో నన్ను చూపించారు. ఈ సినిమా తర్వాత నేను అన్ని ఎమోషన్స్, అన్ని జానర్స్ చేయగలను అనే పేరొస్తుంది. ఆటిట్యూడ్ స్టార్ అనేది నేను పెట్టుకున్నది కాదు. "రామ్ నగర్ బన్నీ" సినిమా చూశాక నేను ఆ ట్యాగ్ కు అర్హుడిని కాదు అంటే తీసేస్తా. నన్ను ట్రోల్ చేసే వారి గురించి ఇప్పటికే నా అభిప్రాయం చెప్పాను. ట్రోల్స్ వల్ల నేను పెద్దగా బాధపడలేదు. వాటిని పాజిటివ్ గా తీసుకున్నా. నేను సినిమాలు చేసేది నన్ను ఇష్టపడే ప్రేక్షకుల కోసం. వారికి నా నటన నచ్చితే చాలు అనుకుంటున్నా. మా మూవీకి అశ్విన్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. అతను అనిరుధ్ లా గుర్తింపు తెచ్చుకుంటాడని చెప్పగలను. నాకు ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేయాలని ఉంది. మంచి నటుడిగా పేరు తెచ్చుకోవాలి. అవకాశం వస్తే అన్ని జానర్ మూవీస్ లో నటిస్తా. ప్రస్తుతం మూడు చిత్రాల్లో నటిస్తున్నా. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తా.

Owned, Printed & published by JP Publications Printers and Graphics. Address 10-7-123/A, Girmajipet, dist - Warangal, TS India 506 002. E mail: aksharavidhanam@gmail.com Cell no. 9160 88 5555, Editor Samrat Vadnala Responsible for news selection under PRB ACT. RNI No. TELTEL 12338/2023